

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 5 । జులై । 2023 । పేజీలు : 7


## భట్రాజు కులం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా హేమలత



**ఆత్మకూరు (ఎం) . జూలై 4 (మనం న్యూస్):** హైదరాబాద్ ఇంజాపూర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం మహిళా విభాగం ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షురాలు గా ఆత్మకూరు మండల కేంద్రము నకు చెందిన మాజీ ఎంపీపీ ప్రతికంతం హేమలత రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.

## తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, జూలై 4 (మనం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి నివాళులు అర్పించారు. మంగళవారం నాడు తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్న తరువాత మహనీయులను గౌరవించుకుంటున్నామని, అందులో భాగంగా దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమానికి పాటుపడుతున్నదని, గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా 2017 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లాలో 32 వేల మంది లబ్దిదారులను గుర్తించి ఇప్పటి వరకు 19 వేల మందికి గొర్రెల యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని, అందుకు గాను 232 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు, స్కాలర్షిప్స్, స్టడీ సర్కిల్స్ వినియోగించుకొని విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడని, దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి తన ప్రాణాలర్పించారని, తెలంగాణ సమాజంలో అన్యాయాలను ఎదురించే ధైర్యం ఇలాంటి మహనీయుల స్పూర్తి వల్లనే వచ్చిందని అన్నారు. గతంలో నిర్లక్ష్యానికి, అసమానతలకు గురై తెలంగాణ సాధించుకున్న తర్వాత అందరిని గౌరవించుకుంటు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు బీరు మల్లయ్య, అనూరాధ, జిల్లా వెనుకబడిన తరుగుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాలరెడ్డి, జిల్లా మైన్స్ ఎడి వెంకటరమణ, కలెక్టరేటు ఎ.ఓ. నాగలక్ష్మి, సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, గిరిధర్, రామారావు, రామ్మూర్తి, జిల్లా గొల్ల కురుమ సంఘ అధ్యక్షులు గవ్వల నర్సింహ్మా, వైస్ ప్రెసిడెంట్ పేరపు రాములు, జె.సత్యనారాయణ, ప్రతినిధులు మహేందర్, బాలరాజు, కడారి వెంకటేశ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, జులై 4 (మనం న్యూస్):** పంటల వివరాలను 15 రోజులలో ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతుబంధు, రైతు బీమా, పంట వివరాలు నమోదు, ఎరువులు, విత్తనాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు 10 వేల 7 ఎకరాలలో వరి నాట్లు అయ్యాయని, లక్షా 78 వేల 607 ఎకరాలు వరి నాట్లకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. లక్షా 127 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని, అలాగే కందులు 180 ఎకరాలలో వేశారని, మిగతా పంటలన్ని కలిపి 8 వేల ఎకరాలలో వేయడం జరిగిందని అన్నారు. పంటల పూర్తి వివరాలను 15 రోజుల లోపు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎరువులపై మాట్లాడుతూ జులై మాసం చివరి వరకు జిల్లాలో 16,947 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 16,397 మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగాలని ఆదేశించారు. రైతుబంధుపై సమీక్షిస్తూ జిల్లాలో 2 లక్షల 66 వేల 881 పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని, 18,611 పాస్ పుస్తకాలు పెండింగులో ఉన్నాయని, వీటిని ఈనెల ఏడవ తేదీలోగా డాటా తీసుకొని రైతుబంధు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రైతు బీమాపై మాట్లాడుతూ జిల్లాలో 20 కేసులు పెండింగులో ఉన్నాయని, వీటికి సంబంధించిన పత్రాలతో రెండు రోజుల్లోపు అప్లోడ్ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమీక్షా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మైహోం పరిశ్రమకు సోషల్ రెస్పాన్సిబిలిటీ అవార్డు



**మేళ్ళచెర్వు,జూలై4,(మనంన్యూస్):** తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎక్సలెంట్ అవార్డ్స్ భాగంగా స్థానిక మైహోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలో అవార్డును అందుకుంది. ఇండస్ట్రీస్ మరియు శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్ టెక్నికల్ వివిఎస్ నారాంగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మైహోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలో గత కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని, అలాగే..

2 లో

## సైబర్ నేరగాళ్ల చేతిలో పొగొట్టుకున్న ధనం రికవరీ

= సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

= లింక్ లను మెసేజ్ లను క్లిక్ చేసి మోసపోవద్దు

= జిల్లా ఎస్పీ అపూర్వరావు

**నల్గొండ, జూలై 4 (మనం ప్రతినిధి) :** ఆన్ లైన్ మార్కెటింగ్ ప్రొడకట్స్ లలో తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక మొత్తంలో డబ్బు పొందవచ్చు అని ఆశ చూపించే మోసపూరితమైన సైబర్ నేరగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు. కనగల్ మండల కేంద్రానికి చెందిన గొట్టిగోర్ల అవినాష్ కి వాట్స్ అప్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు అన్ లైన్ మార్కెటింగ్ ప్రొడక్ట్ అని మెసేజ్ పంపించి తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక మొత్తంలో లాభాలు వస్తాయి అని మభ్య పెట్టగా మొదటగా 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టగా కొన్ని ప్రొడకట్స్ పంపగా వాటిని విక్రయించినాడు.దానికి కొంత ఎక్కువ డబ్బులు ఇచ్చి ఆశ చూపించి ఎక్కువ డబ్బులు పెట్టే విధంగా నమ్మకం కలగజేయగా అతను ఇలా మొత్తం 50 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగింది. అతని యాప్ లో 90 లక్షలు రూపాయలు కనిపిస్తున్నాయి కానీ వాటిని డ్రా చేయడానికి వీలు కాకుండా ఉండగా అప్పుడు మోసపోయామని గమనించి సదరు వ్యక్తి వెంటేనే సైబర్ క్రైమ్



పోలీసులు పిర్యాదు చేయగా యస్.పి గారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసి సైబర్ నేరగాని యొక్క అకౌంట్ ను ఫ్రిజ్ చేసి 19 లక్షల రూపాయలను రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడని,..

2 లో

# నాణ్యతతో రోడ్డుపనులు త్వరగా పూర్తి చేయాలి

- త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ లేదా కేటీఆర్ పర్యటన
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ, జూలై 4( మనం ప్రతి నిధి) :** త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గానీ లేదా పుర పాలక శాఖ మంత్రి కేటీఆర్ గాని నల్లగొండలో సందర్శించే అవకాశం ఉన్నందున రోడ్డు వెడల్పు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని గడియారం సెంటర్ నుండి పెద్ద బండ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దబండ వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల్లో మధ్య మధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతుండడంతో వాటిని పరిష్కరించి వెంటనే నిర్మాణపు వేగాన్ని పెంచాలని నాణ్యతతో కూడిన రోడ్డు డివైడర్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు.సుమారు మూడు గంటల పాటు మండుటెండలను లెక్కచేయకుండా రోడ్డు వెడల్పు నిర్మాణం పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యుత్ లైన్లను ట్రాన్స్ఫార్మర్లను వెంటనే షిఫ్ట్ చేసి, పనులకు ఆటంకం కలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కె.వి రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, కౌన్సిలర్లు, గోగుల శ్రీనివాస్ యాదవ్, పబ్బు సందీప్, బోయినపల్లి శ్రీనివాస్, మహమ్మద్ సమీయొద్దీన్,ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్,ఆలకుంట్ల మోహన్ బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు నేతాజీ, వంశీ చంద్,చింతల బిక్షపతి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు వెంట ఉన్నారు.

## మస్జిద్ డ్రైనేజ్ కు సమస్యను పరిష్కరించండి



**హాలియా, జూలై 4(మనం న్యూస్) :** హాలియ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మస్జిద్ డ్రైనేజ్ నీరు వెళ్ళే మార్గం చెత్తా చదారం మరియు మట్టి పడి డ్రైనేజ్ పూర్తిగా చెడిపోయినది. మురుగు నీరు బైటికి వెళ్ళే మార్గం లేక నీరు ఆగినది ఈ సమస్యతో మస్జిద్ వారు మరియు చుట్టు పక్కల నివాసం ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయంపై స్థానిక మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అన్వరుద్దీన్ షేక్, మాజి మండల కొ ఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్, ముస్లిం పెద్దలు ఖాదర్ సాబ్, జాహెద్,ఖాసిం, అసిఫ్,మైను, రఫీ,నజీర్,లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## హరిత హోటల్ అకస్మిక తనిఖీ చేసిన శ్రీనివాస్ యాదవ్



**నాగార్జునసాగర్, జూలై 4 (మనం న్యూస్) :** నాగార్జున సాగర్ లోని తెలంగాణ టూరిజం హరిత హోటళ్లను తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారు ఆకస్మికంగా తనిఖీ చేసారు. హరిత హోటల్ కి వచ్చే పర్యాటకులకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఏ అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ టూరిజం హరిత హోటళ్ల అభివృద్ధికై ప్రభుత్వం అన్ని విధాలు గా అండగా ఉంటుందని చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హరిత విజయ విహార్ మేనేజర్ ఎల్ల స్వామికి మరియు సిబ్బందికి భరోసా ఇచ్చారు.

## ఎమ్మెల్యే గాధరి కిశోర్‌ను కలిసిన తౌంట భాస్కర్



**మోత్కూరు, జూలై 4(మనం న్యూస్) :** 108 ఉద్యోగుల సంక్షేమ సంఘ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తొంట భాస్కర్ జన్మదినం సందర్భంగా మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మోత్కూరు, అడ్డగూడురు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూరు మండల రైతుబంధు అధ్యక్షులు కొండ సోమల్లు, అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో ఛైర్మెన్ అడ్డగూడురు పొన్నాల వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీరాముల అయోధ్య, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మోత్కూరు ఎస్సి సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు చెడిపెల్లి రఘుపతి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువజన నాయకులు కూరెళ్ల పరమేష్,తుంగతుర్తి నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి నాయకులు బాలెంల అరవింద్, మున్సిపల్ అధికార ప్రతినిధి మెంట నాగేష్, నకిరేకంటి శ్రీను, కొమ్ము సైదులు, కూరెళ్ళ రాజశేఖర్, కూరెల్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె నోటీస్



**మేళ్లచెరువు మండలం (మనం న్యూస్):** జూలై 4: మేళ్లచెరువు మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈ నెల 06 నుండి విధులను హాజరు కామని ఈరోజు సూపరింటెంట్ మేడం ను ఎంపీపీ కొట్టే పద్మ ని కలిసి కనీస వేతనం ఇవ్వాలి, మల్టీఫర్ పర్పస్ విధానం రద్దు చేయాలి, ఇప్పుడు వరకు ఉన్నవారిని రెగ్యులరైజ్ చేయాలి అని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సైదులు పాల్గొన్నారు

## మినీ బుద్ధవనం సందర్శించిన బౌద్ధ పరిశోధకులు



**నాగార్జునసాగర్, జూలై 4(మనం న్యూస్):** నాగార్జున సాగర్, హరిత విజయ విహార్ ప్రాంగణం లో ఉన్న మినీ బుద్ధవనం బౌద్ధ పరిశోధకులను ఆకర్షిస్తుందని, బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్సపర్ట్ కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సలహా మేరకు ఢిల్లీ నుంచి వచ్చిన బౌద్ధ పరిశోధకులు డా. మాయా జోషి, ఆచార్య చౌదరి ఉపేందర్ రావులకు, ఆయన మినీ బుద్ధవనం లోని అమరావతి, మధుర, గాంధార శిల్ప శైలిలో చెక్కి ప్రదర్శనలో ఉంచిన బోధిసత్వ, తార, మైత్రేయనాథ, ధ్యాన బుద్ధ, స్థానక బుద్ధ శిల్పాల ప్రాశస్త్యాన్ని వారికి వివరించారు. ఈ శిల్పాలు తమనేంతో ఆకట్టుకొన్నాయని డా. మాయా జోషి, అచార్య ఉపేందర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం డిజైన్స్ ఇంఛార్జి, డి.ఆర్. శాంసుందర రావు పాల్గొన్నారని శివనాగిరెడ్డి చెప్పారు.

## మైహోం పరిశ్రమకు సోషల్ రెస్పాన్సిబిలిటీ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

..మెడికల్ క్యాంప్స్, పాఠశాలల అభివృద్ధి, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రభుత్వం అవార్డు ఇచ్చిందని తెలిపారు. సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.... మేళ్ళచెర్వు యూనిట్ నందు యాజమాన్యం చేపట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఈ అవార్డు ఇవ్వడం సంతోషకరమని, అవార్డుకు సహకరించిన పరిసర గ్రామ ప్రజాప్రతినిధులకు, ఈ అవార్డు రావడంలో తోడ్పడిన ప్రతికార్మికుడికి, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో పోగొట్టుకున్న ధనం రికవరీ

(మొదటి పేజీ తరువాయి)

...నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు,అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని, లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు, కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ 155260 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

సైబర్ నేరగాళ్లు చెప్పే మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదు.

సెల్ ఫోన్లు కు వచ్చే కేవైసి అప్డేట్ మెసేజ్లు,బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని చెప్పే మాటలు నమ్మకూడదు.

బహుమతులు వస్తాయంటు పంపే లింకులు క్లిక్ చేయకూడదు సోషల్ మీడియా వేదికగా ఎవరికి బ్యాంకు యొక్క ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి లు తెలియ చేయ కూడదు.

ఈ సందర్భంగా టెక్నాలజీ ఉపయోగించిన రికవరీ చేసిన సైబర్ క్రైమ్ యస్. ఐ వీర శేఖర్, కానిస్టేబుల్ మొక్షిద్ లను జిల్లా యస్.పి గారు అభినందించినారు.

## మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.



**కోదాడ,జులై 04 మనం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కార్యవర్గాన్ని ఆదివారం షాదీఖానాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కల్వనా రెడ్డి హాజరయ్యారు.కాగా కోదాడ నియోజకవర్గ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ అధ్యక్షులుగా ఈర్ల వాసుదేవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిజాముద్దీన్,ప్రధాన కార్యదర్శి. వీరబాబు, బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షురాలు లతీఫ్ బి తదితర కార్యవర్గాన్ని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అసోసియేషన్ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు సహాయ,సహకారాలు అందజేసుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి,ఉపాధ్యక్షులు యాకుబ్ ఆలీ,ప్రధాన కార్యదర్శి.నల్లవోలు కృష్ణారెడ్డి.,గౌరవ సలహాదారులు నర్రాల రుక్మ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో ఆఫీస్ ఎదుట టీఎన్ఎస్ నేతల నిరసన

## సర్కార్ స్కూళ్ల లో వసతులు కల్పించాలి..!



**మిర్యాలగూడ జులై 04 (మనం న్యూస్)** :ఓవైపు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అరకొర పర్మిషన్లు పొంది స్టేట్, సెంట్రల్ సిలబస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తోండ్రని మరోవైపు సర్కార్ స్కూళ్లలో వసతులు కల్పించక రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అధ్వానంగా మారిందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు అన్నారు.ప్రభుత్వ స్కూళ్లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని ఈదులగూడ వద్ద గల ఏమ్మార్సీ భవనంలోని ఎంఈవో ఆఫీస్ ఎదుట టీఎన్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సంక్షేమ పథకాల పేరిట ప్రజలను మభ్య పెట్టడం మానేసి పేద వర్గాలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు.ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యాపారం కొన్ని వేల కోట్లకు చేరిందన్నారు.స్థానిక విద్యాశాఖ అధికారులు మిర్యాలగూడలోని ప్రైవేట్ విద్యా సంస్థల అక్రమ ఫీజుల వసూళ్ల పై నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రతి ఏటా విద్యా సంవత్సరం సీజన్ ప్రారంభం నుంచి అధికారుల,ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న అమలు చేయకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు.నోట్లు, ఓట్లు, సీట్లతో అధికార మార్పిడి జరుగుతుందే తప్ప సామాన్య ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కవన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మార్పుకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీ ఎన్ ఎఫ్ నేతలు చిల్లంచర్ల గోపికృష్ణ,నూకపంగా కాశయ్య,చిలుకల వెంకన్న, రావిరాల నాగేందర్,గణేష్, ఆర్ రమేష్ నాయక్,నవీన్, క్రాంతి తదితరులు పాల్గొనడం జరిగినది.

## జాతీయ అవార్డు గ్రహీత బొమ్మల వెంకన్నకు పరామర్శ



**కోదాడ,జులై 04 (మనం న్యూస్):**

కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రముఖ ఫోటోగ్రాఫర్ జాతీయ అవార్డు గ్రహీత బొమ్మల వెంకన్నను భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి గ బొమ్మల వెంకన్న ఆఫీస్ కి వెళ్లి పరామర్శించి, తన ఆరోగ్య విషయాలను తెలుసుకుని ముచ్చటించారు.అనంతరం వివిధ దేశాలలో జరిగిన ఫోటో ఎగ్జిబిషన్లోల్లో పాల్గొన్న బొమ్మల వెంకన్నని అభినందించారు.భారతదేశ ఖ్యాతిని వివిధ దేశాలకు వ్యాప్తింపజేసిన కోదాడ వాసిగా బొమ్మల వెంకన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట భారత రాష్ట్ర సమితి నాయకులు రాయపూడి వెంకట నారాయణ,అనంతగిరి జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,చిలుకూరు జడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,కెఎస్ఆర్ యువసేన నాయకులు దున్న ప్రవీణ్ పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ



**త్రిపురారం,**

**జూలై 4 (మనం న్యూస్):**

త్రిపురారం లో మొక్కలను ఎంపీపీ అనుముల పాండమ్మ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మక్తాల నరసయ్య గౌడ్ ను అభినందించిన ఎమ్మెల్యే



**ఆత్మకూరు(ఎం), జూలై 4 (మనం న్యూస్)** : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామం యాదగిరిగుట్టలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షులు మక్తాల నర్సయ్య గౌడ్ ను ఆలేరు ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నూతన గౌడ సంఘం భవనంతో పాటు, పల్లె పహాడ్, పారుపల్లి ఎక్స్ రోడ్ నుండి రహీంఖాన్ పేట్ వరకు బీటీ రోడ్ నిర్మించాలని అలాగే పోతిరెడ్డిపల్లి బ్రిడ్జిని ఎత్తు పెంచాలనికోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గనగాని మల్లేశం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోల ఐలయ్య గౌడ్, కడకంచి బీరయ్య, వార్డు సభ్యులు, ఇంద్రాల రాజయ్య, ఇంద్రాల భగవంతు, ఇంద్రాల కిష్టయ్య, ఇంద్రాల అంజయ్య, కోల గణేష్ గౌడ్, ఇంద్రాల యాదయ్య, ఇంద్రాల అంజయ్య, ఇంద్రాల రాములు, ఇంద్రాల ఎల్లయ్య, ఇంద్రాల ముత్తయ్య, ఏనిత్తుల జహంగీర్, ఏనిత్తుల నరసయ్య, ఏనిత్తుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి

**మోత్కూరు, జూలై 4(మనం న్యూస్) :** సాయుధపోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని 27 ఏళ్ల అతి చిన్న వయసులోనే తాను నమ్మిన సిద్ధాంతాన్ని అమలు చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో లో ఆయన 126 వ, జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పరిపాలన ను వ్యతిరేకిస్తూ తన అనుచరులతో వారిని ఆనాటి ప్రభుత్వాన్ని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారిపై పోరాటం చేసిన ఆయన సేవలు చిరస్మరణీయంవన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, పురుగుల నర్సింహ్మా, పట్టూరి భద్రయ్య, బోడభాస్కర్, బుంగ యాదయ్య కె జనార్దన్, బోడ దేవ స్వామి,పాండు, సైదులు పాల్గొన్నారు.



11

## నకిరేకల్ లో గెలిచేది ఏనుగు గుర్తే

చిట్యాల, జులై 04(మనం న్యూస్): నకిరేకల్ లో గెలిచేది బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తే అని జిల్లా ఇంచార్జి లు ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలాల పర్యటనలో భాగంగా మంగళవారం నార్కట్ పల్లి, కట్టంగూర్ మండల బిఎస్పి పార్టీ రివ్యూ మీటింగ్ నార్కట్ పల్లి వాసవి భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు పాల్గొని రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపి బహుజన రాజ్యాం సాధించుకోవాల్సిన అవరసం ఎంతో ఉందని, ప్రజల పక్షాన కొట్లాడే డా. ప్రవీణ్ కుమార్ తన ఉన్నతమైనటువంటి పదవిని వదిలి ప్రజా జీవితంలో కి వచ్చి ప్రజల పక్షాన కో ట్లాడుతున్నారని బహుజన పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధక్షులు కోడి భీమ్ ప్రసాద్, జిల్లా మైనార్టీ కన్వీనర్ పాషా బాయ్, జిల్లా ఈసి మెంబెర్ గ్యార మారయ్య, నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల. అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, కట్టాంగూర్ మండల ఉపాధ్యక్షులు ఏరు వెంకన్న నార్కట్ పల్లి, కట్టాంగూర్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ చేస్తున్న మోత్కూర్ బీజేపీ నాయకులు



**మోత్కూరు, జూలై 4(మనం న్యూస్) :** ప్రధాన మంత్రినరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా జన సంపత్ అభియాన్ లో భాగంగా మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మరియు మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి బైక్ ర్యాలీ ద్వారా వాడవాడనా ఊరు ఊర తిరుగుతూ వివరించారు . ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రామ్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కొంతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు దీటి సందీప్ పాల్గొన్నారు.

## 6 నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



**గుండాల, జూలై 4(మనం న్యూస్) :** ఈ నెల ఆరవ తేదీ నుండి గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ కు మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న మల్టీపర్పస్ విధానం తీసివేయాలని, కార్మికులకు కనీస వేతనం 19500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రామకృష్ణ శ్రీనివాస్ శేఖర్ పరుశరాములు ఇందిరా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పౌష్టిక ఆహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ

## జడ్పీ ఫ్లోర్ లీడర్ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి



**నల్గొండ –జులై 4 (మనం న్యూస్ ) :** తిప్పర్తి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం లోపం నివారించుటకు ప్రభుత్వం అహర్నిశలుగా కృషి చేస్తుందని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జడ్పిటిసి పాశం రాంరెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తిప్పర్తి గ్రామపంచాయతీ క్లస్టర్ కు సంబంధించిన 22 అంగన్వాడి కేంద్రాల్లోని 230 చిన్నారులకు జడ్పిటిసి రాంరెడ్డి తన సొంత నిధులు యాభై వేల రూపాయలతో విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించే పుస్తక సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పాశం రాంరెడ్డి మాట్లాడుతూ చిన్నారులలో పౌష్టికాహార లోపం నివారించుటకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని, చిన్నారి పుట్టినప్పటినుంచి తల్లికి బిడ్డకు కూడా అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని అంగన్వాడి కార్యకర్తలు బాధ్యతాయుతంగా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తల్లులకు పిల్లలకు అందించాలన్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలను అందరిని గుర్తించి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. చిన్నారులకు పౌష్టికాహార లోపం నివారిస్తే వారు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అక్షరాభ్యాసం తో పాటు మాటలు చిన్నారులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే శిక్షణలను కార్యకర్తలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులు యబై వేలతో రుపాయలతో చిన్నారులకు పుస్తక పఠన సామాగ్రిని అందించడంతో అంగన్వాడి కార్యకర్తలు జడ్పిటిసి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్, ఉయ్యాల నాగరాజు, మైనార్టీ సెల్ తిప్పర్తి మండల అధ్యక్షుడు ఎండి బాబర్, అంగన్వాడి సూపర్వైజర్ సునీత, అంగన్వాడి కార్యకర్తలు జానమ్మ, పర్వీన్, సుల్తానా, మమత, నాగమణి ,రజిత, శ్రీదేవి, జయమ్మ, భవాని ,సావిత్రమ్మ, పద్మ ,విమల, భారతి, శ్రీమతి ,తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం : పడాల శ్రీనివాస్



**ఆత్మకూరు(ఎం), జూలై 4 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమాని పడాల శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పిఎస్ గార్డెన్స్ లో మేరా భూత్ సబ్సే మజ్బుద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని మాటల ప్రభుత్వం అన్నారు. సొంత డబ్బులతో బూనాది కాల్వ పనులు చేపిస్తున్నాని చెప్పుకుంటున్న ఆలేరు శానసభ్యురాలు గొంగిడి సునీత ఇంతవరకు పనులు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, పూటకో కొత్త పథకం పేరుతో ప్రజలను మభ్య పెడుతూ జీవితాంతం బిఆర్ఎస్ కుటుంబానికి సరిపోయే డబ్బులు సంపాదించుకుంటున్నారని త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం రామలింగేశ్వర ఆలయం నుండి పిఎస్ గార్డెన్ వరకు బీజేపి పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశీనాథ్,మండల ఇంఛార్జి సుర్వి శ్రీనివాస్, విస్తరక్ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గుర్రం చైతన్య , మాజీ మండల అధ్యక్షుడు బండారి సత్యనారాయణ జిల్లా నాయకుడు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మేడి సాగర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, సోమేష్ పిక్క పరశురాములు సంతోష్ మణికంఠ ఉదయ్, విజయ్ వివిధ గ్రామల బూత్ అద్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**మోత్కూరు, జూలై 4(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రా లో పెండింగ్ లో ఉన్నా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న విధానాన్ని నిరసిస్తూ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ ను దహనం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెడే అంబేత్కర్, జిల్లా కార్యదర్శి గణగాని నగేష్, జిల్లా సెక్రటరీ ఆవుల సాయి ప్రసాద్, మండల నాయకుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ అద్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకట్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కూరేళ్ల కిరణ్,కాశమేని మహేందర్,అన్నెపు నర్సింహ,మెంట సురేష్, వర్రే మధు,మెంట గణేష్, గుండు రాజేష్,వస్తుప్పుల వినోద్,గోషెట్టి రఘు,అలకుంట శ్రీను,వల్లపు రాజు,అన్నెపు బుగ్గ రెడ్డి,వర్రే సురేష్,బందెల రవి, ఎర్రబెల్లి కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని ఉప్పలయ్య, ఉయ్యాల అంజయ్య,మోత్కూర్ సురేష్ చారి,అన్నెపు వెంకన్న,గుండగొని నర్సింహ,చిప్పలపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## జగన్ సేవలు చిరస్మరణీయం: ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్

### .....వెంకటేశ్వరనగర్(మాల్)లో వూరె జగన్ జ్ఞాపకార్థం ప్రజలకు అన్నదానం



**చింతపల్లి జూలై 4 (మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తవూరె జగన్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్ అన్నారు.గౌడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో 3వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సమాజంలోని ప్రతి ఒక్కరితో కలిసి మెలిసికుటుంబ సభ్యులుగా ఉండేవారన్నారు. వ్యాపారస్థులతో పాటు రైతులతో ధాన్యం కొనుగోలు విషయంలో లావాదేవిల్లాలో సైతం పారదర్శంగా వ్యవహరించేవారన్నారు. విచ్చేసిన వారికీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వూరె యాదయ్య ధర్మపత్నీ పార్వతమ్మ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వూరె లక్ష్మణ్ శ్రీదేవీ,వెంకటేష్, సులోచన, శ్రీనివాస్ సుకన్య, సరిత, కొండా శోభా చంద్రశేఖర్, అలంపల్లి లలిత శివ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, బెదరకొట భాస్కర్, పోలేపల్లి నరేష్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు మృతికి సంతాపం తెలిపిన మంత్రి



**పెన్‌పహడ్ జూలై 04 మనం న్యూస్:** మండల పరిధిలోని నారాయణగుడెఀ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు నారాయణ మాధవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మృతదేహానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నిమ్మల ప్రవీణ్ తండ్రి వెంకటయ్యకు ఆరోగ్యం బాగోలేదని తెలిసి మంత్రి స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ మండలి మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మామిడి నాగయ్య, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, రమణ, దేవయ్య, కృష్ణ, జగన్, వినయ్, సతీష్, నారాయణరెడ్డి, లింగారెడ్డి, నరేష్, శ్రీను, పాల్గోన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన



**జాజిరెడ్డిగూడెం, జూలై04(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలంలోని నాణ్యతండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కళాబృందంచే కళాప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాచకొండ కావ్య, కళాకారులు వెన్నల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.